VISION BHARATH REPORTER
విభారే
VIBHARE TELUGU DAILY
విలేఖరులు కావలెను
గత నాలుగు సంవత్సరాల నుండి వెలువడుతున్న "విభారే" తెలుగు దిన పత్రికకు కర్నూలు జిల్లాలోని అన్ని మండలాల వారీగా
అనుభవజ్ఞులైన రిపోర్టర్లు కావలెను.
ఆసక్తిగలవారు వెంటనే సంప్రదించగలరు.
ఆవుల విజయభాస్కర్ రెడ్డి
ఎడిటర్ అండ్ పబ్లిషర్.
MOBILE:
9494498787,9440232308.

# విభారే

తెలుగు దినపత్రిక


VIBHARE TELUGU DAILY

ఆవుల పుల్లారెడ్డి సేవా సమితి
9440232308,9494498787

PUBLISHED FROM KURNOOL ఎడిటర్ : ఆవుల విజయ భాస్కర్ రెడ్డి శుక్రవారం 17-11-2023 సంపుటి : 06 సంచిక : 72 పేజీలు : 8 వెల : రూ 3-00

## ఏపీ హైకోర్టులో చంద్రబాబు బెయిల్ పిటిషన్‌పై

# తీర్పు రిజర్వ్




గుంటూరు: స్కిల్ డెవలప్‌మెంట్ కుంభకోణం కేసులో తెలుగు దేశం పార్టీ అధినేత చంద్రబాబు దాఖలు చేసిన బెయిల్ పిటిషన్‌పై ఆంధ్రప్రదేశ్ హైకోర్టు తీర్పు రిజర్వ్ చేసింది.పిటిషన్‌పై గురువారం హైకోర్టులో వాదనలు కొనసాగాయి. సీఐడీ తరఫున అదనపు ఏజీ పొన్నవోలు సుధాకర్‌రెడ్డి వాదనలువినిపించారు.చంద్రబాబ ుతరఫునసుప్రీంకోర్టు సీనియర్ న్యాయ వాది సిద్ధార్థ లూథ్రా కౌంటర్ వాదనలు వినిపించారు. ఇరువురి వాదనలు ముగియడంతో..ధర్మాసనం తీర్పును రిజర్వ్ చేసింది.ఈ కేసులో చంద్రబాబు మధ్యంతర బెయిల్ కండిషన్స్ ఉల్లంఘించి ర్యాలీలు చేశారు. ర్యాలీలు చేయడంపై తెలంగాణ పోలీసులు కేసులు కూడా పెట్టారు. చిన్నప్ప అనే వ్యక్తి ద్వారా మూడు10 రూపాయల నోట్లు ఉపయోగించి హవాలా ద్వారా కోట్ల రూపాయలు హైదరాబాద్‌కు తరలించారు. బోస్ అనే వ్యక్తి ఫోన్ మెస్సేజ్‌ల ద్వారా ఈ విషయం బయటపడింది. బోస్, కన్వేల్కర్ మెస్సేజ్‌ల ఆధారంగా డబ్బు హైదరాబాద్‌కు చేరినట్లు తెలిసింది.స్కిల్ స్కామ్‌లో మెన్స్ వారే నిధులు మళ్లింపు జరిగిందని నిర్ధారించారు. చంద్రబాబు ఆదేశాల మేరకే ఆ విధంగా వ్యవహరించారు. అప్పటి చీఫ్ సెక్రటరీ తన లెటర్‌లో అప్పటి సీఎం రూ.270 కోట్లు విడుదల చేయమని చెప్పారని ఫైనాన్స్ సెక్ర టరీకి లేఖ రాశారు. చంద్రబాబు పలు అవినీతి కేసుల్లో ముద్దాయిగా ఉన్నారు. కేసు దర్యాప్తు కీలక దశలో ఉంది. చంద్రబాబు సాక్షులను ప్రభావితం చేస్తారు చట్టం ముందు అందరూ సమా నులే. ఈ కేసు తీర్పు ద్వారా సమా జానికి ఒక మెసేజ్ వెళ్లాలి. అందు కే చంద్రబాబుకు బెయిల్ ఇవ్వకూ దదుఎన్నికల ముందు కావాలనే అక్రమకేసుల్లో చంద్రబాబును అరెస్ట్ చేశారు. బెయిల్‌పిటిషన్‌పై విచారణ చేసినప్పుడు.. కేసు మూలాల్లోకి వెళ్లాల్సినఅవసరంలేదు.ఈ కేసులో2018నుంచి విచారణ జరిపి సాధించింది ఏంటి?. ఇప్పుడు మళ్లీ విచారణ ఎందుకు? సీఐడీ డీఐజీ, ఏఏజీలు ఢిల్లీలో ప్రెస్ మీట్లు పెట్టి అసత్యాలు ప్రచారం చేశారు. ఇది అడ్వకేట్స్‌ఎథిక్స్‌కు విరుద్ధం. పోలీస్ వ్యవస్థ ప్రజలకు జవాబు దారీగా ఉండాలి.

# గృహ నిర్మాణశాఖపై సమీక్ష..

## సీఎం జగన్ కీలక ఆదేశాలు



అమరావతి: గృహ నిర్మాణ శాఖపై తాడేపల్లిలోని తన క్యాంప్ కార్యాలయంలో ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి గురువారం సమీక్ష నిర్వహించారు. హౌసింగ్ కింద ఇళ్ల నిర్మాణం వేగాన్ని పెంచాలని సీఎం ఆదేశించారు.ఇప్పటికే 7.43 లక్షల ఇళ్లను అక్కచెల్లెమ్మలకు అందించామన్న అధికారులు.. ఫిబ్రవరి నాటికి మరో 5 లక్షల ఇళ్లు పూర్తిచేసే దిశగా ముందుకు సాగుతున్నామని అధికారులు తెలిపారు. కాలనీల్లో మౌలిక సదుపాయాలను కల్పిస్తున్నామని వెల్లడించారు.సీఎం జగన్ మాట్లాడుతూ, మౌలిక సదుపాయాల కల్పనలో ఎక్కడా రాజీ పడవద్దని స్పష్టం చేశారు. కరెంటు,తాగునీరు ఉన్నాయా? లేవా? అన్న వాటిపై ఆడిట్ చేయించాలన్నారు. ఇప్పటివరకూ తీసుకున్న రుణాలపై వడ్డీ డబ్బు విడుదలకు సన్నద్ధం కావాలన్న సీఎం.. టిడ్కో ఇళ్ల నిర్వహణపై ప్రత్యేక శ్రద్ధ పెట్టాలన్నారు. లబ్ధిదారులతో ఏర్పాటు చేసిన అసోసియేషన్లు సమర్థవంతంగా పనిచేసేలా వారికి తగిన అవగాహన కల్పించాలని, ప్రభుత్వం ఇచ్చిన లక్షల విలువైన ఆస్తిని ఎలా నిర్వహించుకోవాలన్న దానిపై వారికి అవగాహన ఇవ్వాలి" అని సీఎం సూచించారు. ఈసమీక్షా సమావేశానికి గృహనిర్మాణశాఖ మంత్రి జోగి రమేష్, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర హౌసింగ్ కార్పొరేషన్ లిమిటెడ్ చైర్మన్ దవులూరి దొరబాబు, సీఎస్ జవహర్‌రెడ్డి, పురపాలక, పట్టణాభివృద్ధి శాఖ స్పెషల్ శ్రీలక్ష్మి, గృహనిర్మాణ శాఖ స్పెషల్ సీఎస్ అజయ్ జైన్, స్పెషల్ సెక్రటరీ దీవాన్ మైదీన్, టిడ్కో ఎండీ సీహెచ్ శ్రీధర్, మైన్స్ అండ్ జియాలజీ డైరెక్టర్ వీ జీ వెంకటరెడ్డి, ఇతర ఉన్నతాధికారులు హాజరయ్యారు.

## అమరావతి రాజధాని అంశానికి బీజేపీ కట్టుబడి వుంది-పురందేశ్వరి


గుంటూరు,రాజకీయంగా జిల్లాలో కార్యకర్తలు తో కలసి ముందుకు వెళ్తున్నాం. నరేంద్రమోదీ అవినీతి రహిత పాలన అందించారు ప్రజలకు సంక్షేమం కోసం బీజేపీ పెద్దపీట వేసిందని బీజేపీ రాష్ట్ర అధ్యక్షురాలు పురందేశ్వరి అన్నారు. అన్ని వర్గాల్లో ఉన్నవారికి సంక్షేమం అందిస్తున్నాం. పేదలు ఎదుర్కొంటున్నా ఇబ్బందులు గురించి గరీబ్ కల్యాణ్ పథకాన్ని పొడిగిస్తున్నాం. పేదలకు అవావసయోజన ప్రవేశపెట్టిన నరేంద్రమోదీ. రాష్ట్రంలో జరుగుతున్న అభివృద్ధి కేంద్ర నిధులతో చేస్తున్నారు. కేంద్రం ఇచ్చిన నిధులు దారి మళ్లించారు. గ్రామ సచివాలయం నిర్మాణం కూడా ఉపాధి నిధులతో కట్టినవి. అమరావతి రాజధాని అంశానికి బీజేపీ కట్టుబడి వుంది. మూడు రాజధానులు అంటూ ముడుముక్కలకు తెరవేశారు.మహిళల సైతం రాజదానికోసం ఉద్యమం చేస్తున్నారని అన్నారు.500 కోట్లు నిధులతో గుంటూరు ను ఎం అభివృద్ధి చేశారు. వ్యవసాయానికి సంబంధించిన రీసెర్చ్ భవనాలకు కేంద్రం నిధుల మంజూరు చేసింది. రాష్ట్ర ప్రభుత్వం కరెంటు వైర్లను తొలగించిన వైనం. అమరావతిలో టూరిజం కోసం 70 కోట్లు మంజూరు చేయటం జరిగింది. పేద ప్రజలకు ఇళ్లను కేటాయింపు



కోసం కేంద్రప్రభుత్వం లక్ష 70 వేలు మంజూరు చేసింది. రాష్ట్రంలో ఉన్న పాలకుల దృష్టి జేబులు నింపుకోవడానికి తప్ప సుపరిపాలన మీద లేదని ఆమె విమర్శించారు.

# ఏసీబీ వలలో నంద్యాల రవాణా శాఖ ఏఓ





విభారే న్యూస్ ప్రతినిధి కర్నూలు నంద్యాల జిల్లా రవాణా శాఖ లో ఏవో సువర్ణ కుమారి ఇంట్లో సోదరులు ఏసీబీ అధికారుల తనిఖీల్లో తొమ్మిది లక్షల నగదు, బంగారు నగలు, డాక్యుమెంట్స్ ముఖ్యమైన పత్రాలను స్వాధీనం చేసుకున్నామని కర్నూలు ఏసీబీ డి.ఎస్.పి వెంకటాద్రి అన్నారు.ఓవ్యక్తి ఇచ్చిన ఫిర్యాదుమేరకు కర్నూలు నగరంలోధనలక్ష్మినగర్‌లో నివాసముంటున్న సువర్ణ కుమారి ఇంటితో కర్నూల్‌లో రెండు ప్రాంతాలు కర్నూల్ నగరంలో రెండు ప్రాంతాలు సహా నంద్యాల, బనగానపల్లె, మార్కాపురం, హైదరాబాదు కొని స్నేహితులు, బంధువుల ఇళ్లలో మొత్తం ఆరు చోట్ల ఏకకాలంలో ఆరు బృందాలుగా ఏర్పడి బృందాలు తనిఖీలు చేస్తున్నామని చెప్పారు. తనిఖీలు ఉదయం 6:30 గంటల నుంచి మొదలైనట్లు ఆయన పేర్కొన్నారు. మొత్తం అక్రమ ఆస్తుల విలువను లెక్కించే పనిలో తామున్నామని ఆయన తెలిపారుఈసోదాలు రేపటి వరకు కొనసాగుతాయని చెప్పా రు. ఈ తనిఖీల్లోఏసీబీసీఐలు తేజేశ్వర రావు,కృష్ణా రెడ్డి,కృష్ణయ్య, వంశీనాథ్,ఇంతియాజ్ పలువురు ఎస్ఐలు సిబ్బంది పాల్గొన్నారు

## నేడే మణుగూరులో రాహుల్ గాంధీ పర్యటన

మణుగూరు నేడే ఏఐసిసి అగ్రనేత రాహుల్ గాంధీ మణుగూరులో పర్యటించునున్నారు, ఈనెల 30న జరగబోవు సార్వత్రిక ఎన్నికలలో భాగంగా మణుగూరు లో ఎన్నికల ప్రచార నిమిత్తం పాల్గొనడానికి మొట్టమొదటిసారిగా ఏజెన్సీ ప్రాంతమైన పినపాక నియోజకవర్గంలోని మణుగూరుకు ఏఐసిసి అగ్రనేత రాహుల్ గాంధీ రానున్నారు, కాంగ్రెస్ పార్టీ ప్రచారం అన్నారు, ఈ ప్రచార కార్యక్రమంలో రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ అధినాయకత్వం పాల్గొంటారు

# స్పష్టమైన ముసాయిదా ఓటర్ల జాబితాను రూపొందిస్తున్నాం

## జిల్లా కలెక్టర్ డాక్టర్ మనజీర్ జిలాని సమూన్

విభారె న్యూస్ నంద్యాల మా ప్రతినిధి నవంబర్ 16 - జిల్లాలో స్పష్టమైన ముసాయిదా ఓటర్ల జాబితా రూపకల్పనకు కృషి చేస్తున్నట్లు జిల్లా కలెక్టర్ డా.మనజిర్ జిలాని సమూన్ రాష్ట్ర ఎన్నికల ప్రధాన అధికారి ముఖేష్ కుమార్ మీనాకు వివరించారు.గురువారం విజయవాడలోని ఎన్నికల ప్రధాన అధికారి కార్యాలయం నుండి ముసాయిదా ఓటర్ల జాబితా ప్రచురణ నాటికి పెండింగ్‌లో ఉన్న దరఖాస్తుల స్థితి, ఓటర్ల జనాభా నిష్పత్తి, లింగ నిష్పత్తి మరియు ఓటర్ల నమోదు, అనామలిస్ ఓటర్ల పెండింగ్, ముసాయిదా జాబితాలో ఓటర్ల చేర్పులు, తొలగింపులు, సవరణలు, రాజకీయ పార్టీల ఫిర్యాదులు, ఎపిక్ కార్డుల ప్రింటింగ్, పంపిణీ తదితర అంశాలపై అన్ని జిల్లాల కలెక్టర్లతో రాష్ట్ర చీఫ్ ఎలక్టోరల్ ఆఫీసర్ మరియు రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి ముఖేష్ కుమార్ మీనా వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష నిర్వహించి దిశా నిర్దేశం చేశారు.ఈ వీడియో కాన్ఫరెన్స్ లో కలెక్టరేట్ వీడియో కాన్ఫరెన్స్ హాల్ నుండి జిల్లా కలెక్టర్ డా.మనజిర్ జిలాని సమూన్, డిఆర్ఓ పుల్లయ్య తదితరులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ డా.మనజిర్ జిలాని సమూన్ మాట్లాడుతూ ముసాయిదా ఓటర్ల జాబితా ప్రచురణ నాటి నుండి ఇప్పటి వరకు ఫారం-6 దరఖాస్తులు 20,319 పెండింగ్ లో వున్నాయని, ఫారం-7 దరఖాస్తులు 11,528, ఫారం-8 దరఖాస్తులు 8907 పెండింగ్ లో వున్నాయని రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారికి వివరించారు. పెండింగ్ లో వున్న దరఖాస్తులను త్వరితగతిన పరిష్కరించేందుకు నియోజకవర్గ ఎలక్ట్రోల్ అధికారులు, తాసిల్దారులకు తగు ఆదేశాలు జారీ చేశామన్నారు. ఎన్నికల పాపులేషన్ రేషియో, జెండర్ రేషియో, జంక్ క్యారెక్టర్స్,10 కంటే ఎక్కువ ఓట్లు వుండి పెండింగ్ లో ఉన్న వాటికి సంబంధించి



ఇంటింటి సర్వేలో పూర్తిస్థాయి విచారణ చేపట్టి ఓటర్ల జాబితాలో సవరిస్తామన్నారు. గత నెల 27వ తేదీ ప్రచురించిన ముసాయిదా ఓటర్ల జాబితాలో 957 ఓటర్లు అదనంగా నమోదు కాగా, షిఫ్ట్,డబల్, డెత్ తదితర కారణాలవల్ల 3089 ఓటర్లను తొలగించగా నవంబర్ 15 నాటికి జిల్లాలో 13,56,152 మంది ఓటర్లు ఉన్నారని కలెక్టర్ వివరించారు. ఎన్నికల కమిషన్ ఆదేశాల మేరకు ఎపిక్ కార్డుల జనరేషన్ కు చర్యలు తీసుకుంటామని కమిషనర్ కు నివేదించారు. ముసాయిదా ఓటర్ల జాబితాపై అభ్యర్థనలు, తొలగింపులు, కొత్త ఓటర్ల నమోదు, అభ్యంతరాల స్వీకరణ జరుగుతోందన్నారు. రాజకీయ పార్టీల నుంచి అందిన ఫిర్యాదుల పరిష్కారానికి అధిక ప్రాధాన్యత ఇచ్చి పరిష్కరిస్తున్నట్లు పేర్కొన్నారు. మృతి చెందిన, మారిపోయిన, డబుల్ ఎంట్రీ ఓట్లపై క్షేత్రస్థాయిలో పరిశీలిస్తున్నామన్నారు.. . జిల్లాలో ముఖ్యంగా 18, 19 సంవత్సరాల యువ ఓటర్ల నమోదుపై దృష్టి పెట్టినట్లు తెలిపారు..ఈ వీడియో కాన్ఫరెన్స్ లో నంద్యాల, ఆత్మకూరు, డోన్ ఆర్డీవోలు శ్రీనివాసులు, ఎం దాసు, వెంకటరెడ్డి, ఎన్నికల విభాగపు అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## చంద్రబాబు ఆరోగ్యంపై సజ్జల సంచలన వ్యాఖ్యలు

అమరావతి: తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు చంద్రబాబు మెడికల్ రిపోర్టుపై ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ సలహాదారు సజ్జల రామకృష్ణారెడ్డి గురువారం సంచలన వ్యాఖ్యలు చేశారు. సజ్జల మీడియాతో మాట్లాడుతూ? చంద్రబాబు మెడికల్ రిపోర్టులపై అనుమానాలు వ్యక్తం చేశారు. ప్రస్తుతం మెడికల్ బెయిల్ పై ఉన్న చంద్రబాబు.. మరికొంత కాలంబెయిల్‌పైఉండేందుకుమెడికల్‌రిపోర్టులుఇచ్చారనిఆరోపించారు.కానీచంద్రబాబును చూస్తుంటే ఆరోగ్యవం తుడిగా కనిపిస్తున్నా..అనారోగ్యంగాఉన్నట్టు మెడికల్ రిపోర్టులు ఇచ్చారని తెలిపారు.మెడికల్ బెయిల్ పై కూడా రాజకీయాలు చేస్తున్నారని విమర్శించారు. చంద్రబాబుకు మెడికల్ రిపోర్టులు ఇచ్చిన వారు వైద్యులా? రాజకీయ నివేదికలా? అర్థం కావడం లేదన్నారు. మెడికల్ రిపోర్టులపై చంద్రబాబు నిర్వాకం స్పష్టంగా ఉందని విమర్శించారు. చంద్రబాబు వ్యవస్థలను ఎలా మేనేజ్ చేస్తున్నారో మెడికల్ రిపోర్టులే ఉదాహరణ అని వివరించారు.

# దేశానికే ఆదర్శం సచివాలయ వ్యవస్థ..

## మూడో రోజు గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే వై బాలనాగిరెడ్డి

కోసిగి, నవంబర్16(విభారె న్యూస్) భారతదేశంలో ఏ రాష్ట్రంలో లేని విధంగా సియం జగనన్న ప్రవేశపెట్టిన సచివాలయ వ్యవస్థ దేశానికే ఆదర్శంగా నిలిచిందని ఎమ్మెల్యే వై బాలనాగిరెడ్డి కొనియాడారు.గురువారం మండల కేంద్రము కోసిగి 5వ సచివాలయం నందు మూడో రోజు గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమంకు మండల జేసియస్ ఇంచార్జ్ పి మురళీమోహన్ రెడ్డితో కలిసి ఎమ్మెల్యే వై.బాలనాగి రెడ్డి పాల్గొన్నారు. ఈసందర్బంగా ఆయన మాటాడుతూ సచివాలయ వ్యవస్థ



ద్వారా వాలింటర్లను నియమించి,అర్హులైన ప్రతి ఒక్కరికీ సంక్షేమ పథకాలను అందివ్వడవే ఇందుకు నిదర్శనమని ఆయన చెప్పారు.అనంతరం సచివాలయాన్ని సందర్శించి, రికార్డులను తనిఖీ చేసి, విజిటర్స్ బుక్ నందు సంతకం చేశారు.ఈకార్యక్రమంలో మండల నాయకులు,ఆయా గ్రామాల సర్పంచ్లు, యంపీటీసిలు,కార్యకర్తలు, సచివాలయ కన్వీనర్లు,గృహ సారథులు,అభిమానులు, వాలింటర్లు తదితరులు పాల్గొన్నారు.

# సంపాదకీయం

శుక్రవారం 17-11-2023

## స్టాక్ మార్కెట్లో మహాపతన భయం

మరో ఆరు నెలల్లో దేశంలో అతి పెద్ద ఈవెంట్ ఉంది, ప్రజలందరి ప్రయోజనాలతో అది ముడిపడి ఉంది. అదే.. ఏప్రిల్-మే 2024లో జరగనున్న లోక్‌సభ ఎన్నికలపై స్టాక్ మార్కెట్‌కు కూడా చాలా ఆసక్తి ఉంటుంది. ఇన్వెస్టర్ల అంచనాలకు అనుగుణంగా ఎన్నికల ఫలితాలు రాకపోతే, మార్కెట్ మీద అతి ప్రతికూల ప్రభావం చూపుతుంది. 2024 లోక్‌సభ ఎన్నికల ఫలితాలు మార్కెట్ అంచనాలను అందుకోకపోతే, భారత స్టాక్ మార్కెట్ 30 శాతం వరకు పతనమయ్యే అవకాశం ఉందని మోర్గాన్ స్టాన్లీ లెక్కగట్టింది. ప్రపంచంలో అత్యధిక జనాభా కలిగిన దేశంలో ఎన్నికలు జరగనున్నందున, వి3.7 ట్రిలియన్ల విలువైన భారత స్టాక్ మార్కెట్‌లో మార్పులు వచ్చే అవకాశం ఉందని వాల్‌స్ట్రీట్ బ్యాంక్ చెబుతోంది."కాంగ్రెస్ నేతృత్వంలో ఇండియా. పేరిట ఏర్పడిన ప్రతిపక్ష కూటమిలో కుదిరిన సీట్ల ఒప్పందం సార్వత్రిక ఎన్నికల్లో వేడిని చల్లబరుస్తుంది, మే నెలలో వెల్లడయ్యే ఫలితాల అంచనాలను కూడా తగ్గిస్తుంది" అని, మోర్గాన్ స్టాన్లీ స్ట్రాటెజిస్ట్ ఒక నోట్‌లో రాశారు. ఇన్వెస్టర్ల అంచనాలకు విరుద్ధంగా ఫలితాలు వస్తే మార్కెట్ 30 శాతం మేర జారిపోవచ్చని అంచనా వేశారు. లోక్‌సభ ఎన్నికల తర్వాత కేంద్రంలో ప్రభుత్వం మారితే, పరిపాలన శైలితో పాటు విధాన సంస్కరణల్లోనూ మార్పు ఉంటుందని, ఇది పెట్టుబడిదార్ల సెంటిమెంట్‌ను ప్రభావితం చేస్తుందని మోర్గాన్ స్టాన్లీ స్ట్రాటెజిస్ట్ నోట్‌లో ఉంది. అయితే, మోర్గాన్ స్టాన్లీ మరో అంచనాను కూడా వెలువరించింది. వచ్చే ఎన్నికల్లో, నరేంద్ర మోదీ నాయకత్వంలోని భారతీయ జనతా పార్టీ (ఃఏఖ) మెజారిటీ సంపాదిస్తుందని, దీనివల్ల 2024లో బీఎస్‌ఈ సెన్సెక్స్ 14 శాతం పెరుగుతుందని లెక్కవేసింది. 2024 లోక్‌సభ ఎన్నికల్లో ఎన్డీయే ప్రభుత్వం వరుసగా మూడోసారి అధికారంలోకి రాకపోతే మార్కెట్ మట్టికరిచే అవకాశం ఉందని జెఫరీస్‌కు చెందిన క్రిస్టోఫర్ ఉడ్ కూడా గతంలో అంచనా వేశారు. భారత స్టాక్ మార్కెట్ 25 శాతం కుప్పకూలవచ్చని, అయితే అలాంటి అవకాశాలు చాలా తక్కువగా కనిపిస్తున్నాయని ఉడ్ చెప్పారు. 2014 లోక్‌సభ ఎన్నికల ఫలితాలు 16 మే 2014న వెలువడ్డాయి. ఓట్ల లెక్కింపు తర్వాత, నరేంద్ర మోదీ నాయకత్వంలో అత్యధిక మెజారిటీతో కేంద్రంలో ఎన్డీయే ప్రభుత్వం ఏర్పడబోతోందని స్పష్టమైంది. ఆ రోజు, తొలిసారిగా, బీఎస్‌ఈ సెన్సెక్స్ 25,000 స్థాయిని విజయవంతంగా దాటింది, 1450 పాయింట్లకు పైగా ఎగబాకింది. ఎన్‌ఎస్‌ఈ నిఫ్టీ కూడా తొలిసారిగా 7,500 స్థాయిని అధిగమించింది. 2019 లోక్‌సభ ఎన్నికల ఓట్ల లెక్కింపు రోజున, నరేంద్ర మోదీ నేతృత్వంలోని ఎన్డీయే ప్రభుత్వం రెండోసారి పగ్గాలు చేపడుతుందన్న సూచనలు వెలువడ్డాక, సెన్సెక్స్ తొలిసారిగా 40,000 మార్కును దాటింది. నిఫ్టీ చారిత్రక రికార్డు స్థాయి 12,000 మార్క్‌ను ఓవర్ టేక్ చేసింది. గత చరిత్రకు అనుగుణంగా 2024లోనూ ఇండియన్ స్టాక్స్ పెరగవచ్చని మోర్గాన్ స్టాన్లీ అంచనా వేస్తున్నప్పటికీ, పెట్టుబడిదారుల అంచనాలకు అందని ఫలితం వస్తే ఇండియన్ ఈక్విటీ బెంచ్‌మార్క్‌లో 30% పతనం తప్పదని అంటోంది. కార్పొరేట్ ఆదాయాలు, దేశ ఆర్థిక వృద్ధి కలిసి లోకల్ ఢ గ్లోబల్ ఇన్వెస్టర్లను ఆకర్షించడంతో, ఈ సంవత్సరంలో (2023) ఇండియన్ స్టాక్స్ 7% పెరిగాయి.

## ఆంధ్రప్రదేశ్ కు మళ్లీ జగన్ ఎందుకు కావాలో ప్రజలకు తెలియచేయాలి.. ఎమ్మెల్యే వై బాలనాగిరెడ్డి



కోసిగి,నవంబర్ 16(విభారె న్యూస్) ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రిగా వైయస్ జగన్మోహన్ రెడ్డి మళ్ళీ ఎందుకు కావాలో వై ఏపీ నీడ్స్ జగన్ కార్యక్రమం ద్వారా ప్రజలకు తెలియజేయాల్సిన అవసరం ఎంతైనా ఉందని ఎమ్మెల్యే వై బాలనాగిరెడ్డి అన్నారు. గురువారం మండల కేంద్రము కోసిగి 5వ సచివాలయం నందు మండల జేసియస్ ఇంచార్జీ పి మురళీ మోహన్ రెడ్డితో కలిసి వై ఏపీ నీడ్స్ జగన్ కార్యక్రమంకు ముఖ్యఅతిథిగా ఎమ్మెల్యే వై బాలనాగిరెడ్డి హాజరైయ్యారు ముందుగా 5వ సచివాలయం నందు నరరత్నాల పథకాల అర్హుల జాబితా(డిస్ ప్లే)ను ఆవిష్కరించిన అనంతరం వడ్డేగేరి నందు వైయస్సార్సీపీ జెండాను ఎమ్మెల్యే శ్రీ వై బాల నాగిరెడ్డి ఆవిష్కరించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ,రెండోసారి సియంగా జగన్మోహన్ రెడ్డి గారిని గెలిపించుకోవాల్సిన ఆవశ్యకత ఎందుకు అనే విషయాన్ని ప్రతి గడపలో వివరించి ప్రతిపక్ష నాయకుల అబద్దాల మాటలను నమ్మి, మోసపోకుండా చూడాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. అనంతరం కిట్లను వాలింటర్లకు అందజేశారు. అనంతరం ఎమ్మెల్యే బాల నాగిరెడ్డిని,మురళీ రెడ్డిని శాలువా కప్పి, గజమాలతో సత్కరించారు ఈకార్యక్రమంలో మండల నాయకులు, సచివాలయ కన్వీనర్లు,గృహ సారథులు, వాలింటర్లు పాల్గొన్నారు.

## రాక్షస పాలనను తరికొట్టేందుకే తెలుగుదేశం జనసేనా కలయిక..





విభారే న్యూస్ డోన్ మా ప్రతినిధి :- నవంబర్ 16 డోన్ పట్టణంలో తెలుగుదేశంపార్టీ కార్యాలయం నందు "తెలుగుదేశం - జనసేనా" ఆత్మీయ సమావేశం కావడం జరిగింది. ఈ సమావేశంలో డోన్ నియోజకవర్గ టిడిపి ఎమ్మెల్యే అభ్యర్థి ధర్మవరం మన్నే సుబ్బారెడ్డి, రాష్ట్ర తెలుగుదేశంపార్టీ కార్యదర్శి వలసల రామకృష్ణ, జనసేనా గడ్డం బ్రహ్మం హాజరయ్యారు. ఈ సమావేశంలో పరిచయ కార్యక్రమం అనంతరం తెలుగుదేశం-జనసేనా భవిష్యత్తు కార్యాచరణ పై ఏవిధంగా ముందుకు వెళ్ళాలనే పలు అంశాలపై సమావేశంలో చర్చించుకోవడం జరిగింది. వైసిపి ప్రభుత్వం చేస్తున్న రాక్షస పాలనను తరికొట్టేందుకు డోన్ నియోజకవర్గంలో తెలుగుదేశం - జనసేనా ఉమ్మడి గా కలసి డోన్ నియోజకవర్గ టిడిపి ఎమ్మెల్యే అభ్యర్థి ధర్మవరం మన్నే సుబ్బారెడ్డి ని గెలిపించుకుంటామన్నా తెలుగుదేశం, జనసేనా నాయకులు. టిడిపి నాయకులు:సీనియర్ టిడిపి నాయకులు వెంకటనారాయణ గౌడ్, రాష్ట్ర టిడిపి ఎస్సీ సెల్ అధికార ప్రతినిధి గంధం శ్రీనివాసులు, డోన్ మండలం టిడిపి అధ్యక్షులు సలీంద్ర శ్రీనివాసులు యాదవ్, ప్యాపిలి మండలం టిడిపి అధ్యక్షులు గండికోట రామసుబ్బయ్య, నంద్యాల జిల్లా టిడిపి బీసీ సెల్ అధ్యక్షులు ప్రజావైద్యశాల బెస్తా మల్లిఖార్జున, నంద్యాల జిల్లా టిడిపి కార్యదర్శి అబ్బిరెడ్డిపల్లె గోవిందు, క్లస్టర్ ఇంచార్జ్ గోవిందు, డోన్ పట్టణ టిడిపి ప్రధాన కార్యదర్శి మహమ్మద్ రఫీ, డోన్ మండలం టిడిపి ప్రధాన కార్యదర్శి ఎల్ఐసి శ్రీరాములు, పట్టణ తెలుగుయువత ప్రధాన కార్యదర్శి సిటికేబుల్ కిరణ్,చంద్ర, దేవరబండ రాము, దేవరబండ మధు గౌడ్, మురళి, సతీష్ తదితరులు. జనసేనా నాయకులు: లాల్ పీరా, మధు, మదిలేటి, చంద్ర, సునీల్, షెబ్బీర్ తదితరులు పాల్గొన్నారు.

## అమర్ రాజా ఆధ్వర్యంలో జాబ్ మేళా....





విభారే న్యూస్ డోన్ మా ప్రతినిధి:- నవంబర్ 16 నిరుద్యోగులకు జాబ్ మేళా అనేది ఒక చక్కని అవకాశమని జాబ్ మేళాలో పాల్గొని ఒక ఉపాధి అవకాశలను పొందాలని అమరరాజా ఇండస్ట్రీస్ సంస్థ ప్రతినిధులు కళ్యాణ్, వర ప్రసాద్, పాతపేట జడ్పీ హైస్కూల్ హెచ్.యం సుబ్బారెడ్డి లు అన్నారు. అమరరాజా ఇండస్ట్రీస్ కంపెనీ వారు డోన్ పూర్వ విద్యార్థి వారాల సురేంద్ర సహకారంతో డోన్ పాతపేట జడ్పీ హైస్కూల్ నందు నిరుద్యోగులకు జాబ్ మేళా నిర్వహించి, ఎంపిక అయిన యాభై మంది యువతీ యువకులకు జాయినింగ్ లెటర్స్ అందివ్వడం జరిగింది. ఎంపిక అయిన వారికి తిరుపతిలో ట్రైనింగ్ ఇప్పించి ఉద్యోగం కల్పిస్తామని సంస్థ ప్రతినిధులు తెలిపారు. ఈ కార్యక్రమంలో శేగు హరినాథ్, పాతపేట, సుధీష్, సాంబ శివ, స్ఫూర్తి సేవా సమితి సభ్యులు స్ఫూర్తి మధు జగదీష్ ప్రవీణ్ మహేష్ తదితరులు పాల్గొన్నారు

## బ్యాంక్ ఆఫ్ ఇండియా ఏటీఎం ప్రారంభం




బాపట్ల నవంబర్ 16 (ఆంధ్రరేఖ ప్రతినిధి)బాపట్ల పట్టణం ఎస్ ఎన్ పి అగ్రహారం శివాలయం గుడి వీధి దగ్గరలో బ్యాంక్ ఆఫ్ ఇండియా ఏటీఎం ను ప్రారంభించిన అలపర్తి శ్రీనివాస రావు,గంటా రాములుఈ సందర్భంగా సీనియర్ మేనేజర్ చేబ్రోలు శివనాగేశ్వర రావుమాట్లాడుతూ మాబ్యాంకు ఖాతాదారులకు మెరుగైన సేవలు అందించడం కొరకు తమ కృషి చేస్తామని తెలియజేశారు

## హోంగార్డ్స్ విధులు సక్రమంగా నిర్వర్తించాలి..



విభారే న్యూస్ డోన్ మా ప్రతినిధి :- నవంబర్ 16 డోన్ పట్టణంలో గురువారం హోంగార్డ్స్ పీరియడ్ ఏర్పాటు చేయడం జరిగింది ఈ కార్యక్రమానికి హోంగార్డ్ డిఎస్పి కృష్ణమోహన్ ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. ఈ సమావేశంలో ఆయన మాట్లాడుతూ హోంగార్డులు విధులు సక్రమంగా నిర్వర్తించాలని అలాగే వారికి హెల్త్ సమస్యలు, ఇన్సూరెన్స్ పై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో హోంగార్డు ఇంచార్జ్ బద్దు నాయక్, సిసి వెంకటేశ్వర్లు, రామయ్య, మాదారు, సంజీవుడు, మునిస్వామి, పాల్గొన్నారు.

## జనసేన పార్టీ నాయకుల ఆత్మీయ సమావేశం



ఎమ్మిగనూరు నవంబర్ 16 విభారే న్యూస్. రాష్ట్ర తెలుగుదేశం పార్టీ ఆదేశాలమేరకు ఎమ్మిగనూరు నియోజకవర్గ జనసేన పార్టీ బాద్యురాలుశ్రీమతి రేఖాగౌడ్, జనసేన పార్టీ సీనియర్ నాయకులు చల్లా వరుణ్,ఎమ్మిగనూరునియోజకవర్గపరిశీలకులు శ్రీరాములు తో కలిసి స్థానిక ఎమ్మిగనూరు పట్టణంలోని మాచాని సోమప్ప మెమోరియల్ హాలు యందు తెలుగుదేశం, జనసేన పార్టీల ఆత్మీయ సామావేశం నిర్వహించి ఈ సమావేశం ను ఉద్దేశించి ప్రసంగిస్తూ రాబోవు రోజులలో టిడిపి, జనసేన పార్టీ నాయకులు, కార్యకర్తలు కలిసి టిడిపి పార్టీ ప్రవేయా పెట్టిన సూపర్ 6 పథకాలను, జనసేన ప్రవేశ పెట్టిన షణ్ముఖ 5 పథకాలను ప్రజల్లోకి విస్తృతంగా తీసుకొని వెళ్లి రాబోవు రోజులలో అవినీతి అరాచక పాలన కొనసాగిస్తున్న వైసిపి జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వాన్ని సాగనంపడానికి తగిన కార్యాచరణ ఏర్పాటు చేసుకొని ఏ విధంగా ప్రజాక్షేత్రంలోకి వెళ్లాలి అనే విషయాన్ని గురించి ఎమ్మిగనూరు నియోజకవర్గ మాజీ శాసన సభ్యులు, రాష్ట్ర టిడిపి ఉపాధ్యక్షులు డా బి వి జయనాగేశ్వర రెడ్డి వివరించారు.

## శ్రీశైల దేవస్థాన అన్న ప్రసాద వితరణ కు భక్తుల విరాళం



శ్రీశైలం నవంబర్ 16 విభారె న్యూస్. శ్రీ భ్రమరాంబిక మల్లికార్జున స్వామి అమ్మవార్ల దేవాలయంలో ప్రతినిత్యం జరిగే అన్న ప్రసాద వితరణకు గాను పశ్చిమగోదావరి జిల్లా వాస్తవ్యులు ఎన్.సింహాద్రి అప్పన్న రు.1,00,116/-లనుఅన్న ప్రసాద వితరణ పర్యవేక్షకులు సి. మధుసూదన్ రెడ్డికి అందజేశారు. వీరికి దేవ స్థానం వారు స్వామి అమ్మవార్ల దర్శనం చేయించి శాలువాతో సత్కరించి, స్వామి అమ్మవార్ల చిత్రపటాన్ని, లడ్డు ప్రసాదాన్ని అందజేశారు.

## శ్రీశైల దేవస్థాన అన్న ప్రసాద వితరణ కు భక్తుల విరాళం



శ్రీశైలంనవంబర్16 విభారె న్యూస్. శ్రీ భ్రమరాంబిక మల్లికార్జున స్వామి అమ్మవార్ల దేవాలయంలో ప్రతినిత్యం జరిగే అన్న ప్రసాద వితరణకు గాను కర్నూలు జిల్లా వాస్తవ్యులు వెంకటేశ్వర రెడ్డి రు.1,00,116/- లను ఆలయ సహాయ కార్యనిర్వహణాధికారి ఐ. ఎన్.వి. మోహన్ కు అందజేశారు. వీరికి దేవస్థానం వారు స్వామి అమ్మవార్ల దర్శనం చేయించి శాలువాతో సత్కరించి, స్వామి అమ్మవార్ల చిత్రపటాన్ని, లడ్డు ప్రసాదాన్ని అందజేశారు.

## లారీ డ్రైవర్ మృతికి..సంతాపం తెలిపిన మోటార్ వర్కర్స్ యూనియన్

విభారే న్యూస్ డోన్ మా ప్రతినిధి :- నవంబర్ 16 మండల పరిధిలోని కొచ్చేరువు గ్రామానికి చెందిన లారీ డ్రైవర్ జి.నాగరాజు (38) మృతికి డోన్ మోటార్ వర్కర్స్ యూనియన్ అధ్యక్ష,కార్యదర్శులు ఏ.వి.భాస్కర్ రెడ్డి,టి.శివరాం సంతాపం వ్యక్తం చేశారు. మృతుడు గత కొంత కాలంగా అనారోగ్యంతో కర్నూలు ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్స పొందుతూ నిన్న ఉదయం మృతి చందగా ఆయన స్వగ్రామం కొచ్చేరువులో గురువారం అంత్యక్రియలు పూర్తి అయినట్లు వారు తెలిపారు. మృతుని అకాల మరణం బాధాకరమని ఆయన కుటుంబానికి తీరని లోటు అని ఆవేదన వ్యక్తం చేశారు. కుటుంబానికి ప్రగాఢ సానుభూతి ప్రకటించారు. కొచ్చేరువు తదితర గ్రామాల లారీ డ్రైవర్లు,ఆటో డ్రైవర్లు అంత్యక్రియల్లో పాల్గొన్నారు.



# సేవ్ బీజేపీ అంటున్న సీనియర్లు

విజయవాడ, నవంబర్ 16, ఆంధ్రప్రదేశ్ భారతీయ జనతా పార్టీలో అంతర్గత సంక్షోభం రాజుకుంటోంది. పార్టీ రాష్ట్ర అధ్యక్షురాలు పురందేశ్వరిని వ్యతిరేకించేవారు ఇంత కాలం సైలెంట్ గా ఉండేవారు. ఇటీవలి కాలంలో ఆమె పనితీరుపై బహిరంగ విమర్శలు చేస్తున్నారు. అలాంటి వారిని ఎప్పటికప్పుడు సస్పెండ్ చేస్తూండటంతో వారు ఇక స్వేచ్ఛ వచ్చిందని మరిన్ని విమర్శలు చేస్తున్నారు. తాజాగా రాయలసీమకు చెందిన ఏవీ సుబ్బారెడ్డి అనే నేత చేసిన ఆరోపణలు బీజేపీలో సంచలనం రేపుతున్నాయి. బీజేపీ అధ్యక్షురాలుగా టీడీపీ కోసం పని చేస్తున్నారని సుబ్బారెడ్డి ఆరోపిస్తున్నారు. ఏపీ బీజేపీ అధ్యక్షునిగా ఉన్న సోము వీర్రాజును హఠాత్తుగా తప్పించిన తర్వాత పార్టీ హైకమాండ్ దగ్గుబాటి పురందేశ్వరిని పార్టీ అధ్యక్షురాలిగా ప్రకటించింది. ఆమె బాధ్యతలు తీసుకున్న తర్వాత కొత్త కార్యవర్గాన్ని నియమించారు. జిల్లాల అధ్యక్షులు సహా అధికార ప్రతినిధులు అందర్నీ మార్చేశారు. అప్పట్నుంచి పార్ట స్తబ్దుగా మారిపోయిందన్న అభిప్రాయం వినిపిస్తోంది. పార్టీలో ముందుగా ఉన్న సీనియర్ నేతలందరూ సైలెంట్ అయిపోయారు. పురందేశ్వరి ఏకపక్ష తీరును జీర్ణించుకోలేకపోతున్నారని చెబుతున్నారు. పార్టీ గెలుపోటములతో సంబంధం లేకుండా.. కష్టపడుతూ వస్తున్న వారందరూ ఇప్పుడు పార్టీ అంశాలపై ఏమి చేయాలని అంతర్గత చర్చలు జరుపుతున్నారు. సీనియర్లు ఇప్పుడు ఆమె వ్యహరసైలిపై నోరెత్తలేకపోతున్నారు. గతంలో గట్టిగా తమ పార్టీ వాయిస్ వినిపించేవారంతా మ్యూట్ మోడ్ లోకి వెళ్లిపోయారు. సోము వీర్రాజు, జీవీఎల్ నరసింహారావు , విష్ణువర్ధన్ రెడ్డి , మాధవ్ వంటి నేతలు ఎక్కడా కనిపించడం లేదు. తెలంగాణలో ఎన్నికల బాధ్యతలివ్వడంతో విష్ణువర్ధన్ రెడ్డి ఏపీ రాజకీయాల కన్నా తెలంగాణలో ప్రచారంపైనే ఎక్కువ దృష్టి పెట్టారు. అందర్నీ కలుపుకుని వెళ్లడంలో కొత్త అధ్యక్షురాలు పురందేశ్వరి విఫలమయ్యారని ఎక్కువ మంది బీజేపీ నేతలు అభిప్రాయపడుతున్నారు. ఆమె అధ్యక్షురాలిగా నియమించిన తర్వాత అందరూ స్వాగతించారు. సోము వీర్రాజు కూడా పెద్దగా నిరాశకు గురి కాలేదు. పురందేశ్వరి నాయకత్వంలో పని చేస్తామన్నారు. అయితే కమిటీలు నియమించిన తర్వాత వారి సూచనలు ఏవీ పరిగణనలోకి తీసుకోకపోవడం.. బీజేపీ కోసం సీరియస్ గా పనిచేసే నేతలను కూడా పక్కన పెట్టడంతో సమస్య ఏర్పడిందని చెబుతున్నారు. సీనియర్ నేతలు పురందేశ్వరి తీరు బీజేపీకి మేలు చేసేదిలా లేదని సైలెంట్ అయిపోయారంటున్నారు. అందర్నీ కలుపుకుని పోక పోవడం వల్లనే సమస్య ఏర్పడిందని చెబుతున్నారు. పురందేశ్వరి వైసీపీ ప్రభుత్వంపై తీవ్ర విమర్శలు చేస్తున్నారు. ఇసుక పాలసీ, మద్యం పాలసీ, అప్పులు, ఆర్థిక స్థితిపై తీవ్ర విమర్శలు చేస్తున్నారు. అదే సమయంలో టీడీపీ విషయంలో సాఫ్ట్ గా వ్యవహరిస్తున్నారు. మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు అరెస్టు విషయంలో పురందేశ్వరి ముందుగానే ఖండించారు. ఆ తర్వాత కూడా టీడీపీపై ఎలాంటి విమర్శలు చేయడం లేదు. కేవలం వైసీపీని టార్గెట్ చేస్తున్నారు. దీంతో ఆ బీజేపీ సీనియర్లు పురందేశ్వరి టీడీపీతో పొత్తు కోసమే పని చేస్తున్నారని అనుమానిస్తున్నారు. టీడీపీతో పొత్తు ఇష్టం లేని నేతలు పురందేశ్వరి కార్యాచరణను వ్యతిరేకిస్తున్నారు. అందుకే సైలెంట్ అయ్యారు. ఏపీలో రెండు ప్రాంతీయ పార్టీలు ఉన్నాయి.ఓ ప్రాంతీయ పార్టీ బలహీనపడితే ఆటోమేటిక్ గా బీజేపీ బలపడుతుంది. అందులోనూ సామాజిక వర్గ సమీకరణాలు, ఇతర రాజకీయాలు చూస్తే టీడీపీకి ఎంత బలహీనపడితే బీజేపీకి అంత బలమవుతుందని బీజేపీ నేతలు విశ్లేషిస్తున్నారు. ఇలాంటి సమయంలో పార్టీని బలోపేతం చేద్దామన్న ఆలోచన కంటే.. తెలుగుదేశం పార్టీకి మద్దతుగా ఉండి... పొత్తులు పెట్టుకునేందుకు పని చేస్తున్నారని.. పార్టీ హైకమాండ్ దృష్టికి ఈ విషయాలన్ని తీసుకెళ్లాలని..సీనియర్ నేతలంతా ప్రయత్నిస్తున్నట్లుగా చెబుతున్నారు. ప్రస్తుతం ఐదు రాష్ట్రాల ఎన్నికలప్రచారంలో బీజేపీ అగ్రనేతలు బిజీగా ఉన్నారు. డిసెంబర్ మూడో తేదీ తర్వాత.. ఏపీ బీజేపీ పంచాయతీని హైకమాండ్ ముందు పెట్టి పార్టీని కాపాడాలని కోరాలని సీనియర్లు భావిస్తున్నట్లుగా చెబుతున్నారు.

## త్రిబుల్ ఐటీలో కొండ చిలువ కలకలం

కడప ఇడుపులపాయ త్రిబుల్ ఐటీ లోని బాయ్స్ హాస్టల్ 2 లో భారీ కొండచిలువ కలకలం రేపింది. మంచం కింద దాక్కొని ఉన్న కొండచిలువలను విద్యార్థులు గుర్తించారు. వెంటనే త్రిబుల్ ఐటీ అధికారులకు సమాచారం తెలిపారు. త్రిబుల్ ఐటీ అధికారుల సమాచారంతో ఘటనా స్థలం వద్దకు వేంపల్లి ఫారెస్ట్ అధికారులు చేరుకున్నారు. కొండచిలువను బంధించి ఫారెస్ట్ జీప్ లో తీసుకుపోయి ఫారెస్ట్ లో వదిలేసారు. ఘటనతో విద్యార్థులు భయాందోళనలో పడ్డారు.

# వరుస స్కామ్ స్టోరీలతో జనసేన

## నిన్న విద్య... ఇవాళ పరిశ్రమలు



విజయవాడ, నవంబర్ 15,వైఎస్ఆర్‌సీపీ ప్రభుత్వం విద్యాకానుక పేరుతో రూ. 120 కోట్ల దోపిడీ చేసిందని జనసేన కీలక నేత నాదెండ్ల మనోహర్ ప్రకటించారు. వైసీపీ ప్రభుత్వంలో సాగుతున్న కుంభకోణాలు అక్రమాలపై రోజుకొకటి చొప్పున బయటపెడతామని జనసేన రాజకీయ వ్యవహారాల కమిటీ ఛైర్మన్ నాదెండ్ల మనోహర్ వారం కిందటే ప్రకటించారు. అందులో భాగంగా విద్యా శాఖలో స్కామ్ ను ఈ రోజు వెల్లడించారు. ప్రభుత్వ స్కూల్స్ లో విద్యార్థులకు ఇచ్చే జగనన్న విద్యా కానుకలో రూ.120 కోట్లు దారి మళ్ళాయని ఇటీవల ఉత్తరప్రదేశ్, ఢిల్లీలో ఎన్ఫోర్స్ మెంట్ డైరెక్టరేట్ 5 కంపెనీలపై దాడులు చేసిందన్నారు. ఢిల్లీలో తీగ లాగితే ఆంధ్ర ప్రదేశ్ లో డొంక కదిలిందని నాదెండ్ల మనోహర్ తెలిపారు. ఉత్తరాంధ్ర నుంచి వయా తాడేపల్లి మీదుగా రాయలసీమకు ఇవి చేరాయా అని నాదెండ్ల ప్రస్నించారు. నిధులు ఎలా దారి మళ్ళాయి అనేదానిపై ఈడీ సమగ్ర విచారణ మొదలుపెట్టిందని.. 5 కంపెనీలు సిండికేట్ గా మారాయి అనేది అర్థం అవుతోందన్నారు. విద్యార్థులకు నాసిరకం బూట్లు, చిరిగిపోతున్న బ్యాగులు ఇస్తున్నారని ఆరోపించారు. కమిషన్ల కోసం ప్రభుత్వ పెద్దలు లాలూచీపడ్డారు. ఇప్పటి వరకూ జగనన్న విద్యా కానుక పేరుతో రూ.2400 కోట్లు నిధులు వెచ్చించారని గుర్తు చేశారు. ఈ 5 కంపెనీలు వెనక ఎవరు ఉన్నారని నాదెండ్ల మనోహర్ ప్రశ్నించారు. పేద విద్యార్థుల పేరుతో కోట్లు దోచేస్తున్నారని.. ప్రభుత్వ పాఠశాలల్లో ఉన్నది 35 లక్షల మంది విద్యార్థులు చదువుతున్నారు. కానీ జగనన్న విద్యా కానుకకు పర్చేజ్ ఆర్డర్ పెట్టింది 42 లక్షలన్నారు. ఈ వ్యత్యాసంలో ఉన్న మొత్తం ఎటు పోతుందని ప్రశ్నించారు. విద్యాశాఖ శాఖ ముఖ్య కార్యదర్శి మాత్రం పెద్ద మాటలు చెబుతూ క్వాలిటీ వాల్ అని విద్యార్థులను మభ్యపెడుతున్నారు. గోడ మీద చూపించే వాటికీ విద్యార్థులకు ఇచ్చే బూట్లు, బ్యాగులకు సంబంధం ఉండటం లేదన్నారు. ఎడమ కాలుకి 3వ నెంబర్ సైజ్, కుడి కాలుకి 5వ నెంబర్ సైజ్ షూస్ ఇస్తున్నారని ఇదేం పద్ధతని ప్రశ్నించారు. క్లాస్ వార్ అని చెప్పే జగన్ పేద విద్యార్థుల పేరుతో కోట్లు మళ్లిస్తున్నారు. పేద విద్యార్థులను, వారి తల్లితండ్రులను మోసం చేస్తున్నారని నాదెండ్ల మనోహర్ ఆరోపించారు. జగనన్న విద్యా కానుకపేరుతో స్కూల్ బ్యాగు, బట్టలు, షూస్ వంటివి ఇస్తున్నారు. అయితే అవి నాణ్యత లేనివి ఇస్తున్నారని..పెద్ద ఎత్తున డబ్బులు దుర్వినియోగం అవుతున్నాయని కొంత కాలంగా విపక్ష నేతలు ఆరోపిస్తున్నారు. ఈ క్రమలో ఢిల్లీలో ఈడీ జరిపిన దాడుల్లో ఏపీకి... ఈ విద్యా కానుక సరఫరా చేసిన కంపెనీల వివరాలు ఉన్నట్లుగా నాదెండ్ల మనోహర్ ప్రకటించడం సంచలనంగా మారింది. రొజుకొకటి చొప్పుననాదెండ్ల మనోహర్ స్కామ్ బయటపెడతామని చెబుతున్నారు. ఏపీ ప్రభుత్వం కొత్తగా తీసుకు వచ్చిన పారిశ్రామిక విధానం సీఎం జగన్ బినామీ కంపెనీలకు భూములు కట్టబెట్టడానికేనని జనసేన పీఏసీ ఛైర్మన్ నాదెండ్ల మనోహర్ ఆరోపించారు. వైసీపీ ప్రభుత్వంలో రోజుకో స్కామ్ అనే నినాదంతో రెండో రోజు ప్రెస్ మీట్లో ఇండస్ట్రీస్ శాఖలో కుంభకోణంపై శ్రీ నాదెండ్ల మనోహర్ వివరాలు వెల్లడించారు. వైసీపీ ప్రభుత్వ కేబినెట్ న్యూ ఇండస్ట్రియల్ లాండ్ పాలసీ అనే విధానాన్ని ఆమోదించింది. ఇది కేవలం సీఎం కి అత్యంత సన్నిహితమైన రెండు మూడు కంపెనీల కోసమే ఈ పాలసీ తీసుకువచ్చారల ఈ పాలసీ పేరుతో వైసీపీ వాళ్ళు భూకుంభకోణాలకు పాల్పడుతున్నారని ఆరోపించారు. రామాయపట్నం పోర్టు దగ్గర ఇండోసోల్ అనే కంపెనీకి 5,148 ఎకరాలు కేటాయించింది. తొలుత 10 సం. లీజు అని చెప్పారు. కొత్త పాలసీ పేరుతో ఆ కంపెనీ కాస్తా ఆ భూమికి లీజుకు తీసుకున్నట్లుగా కాకుండా ఓనర్ కి మారిందన్నారు. లీజు పేరుతో కేటాయించిన భూమి తాలూకు సర్వహక్కులను ఇండోసోల్ కి ధారదత్తం చేసి యజమానిని చేశారని నాదెండ్ల మనోహర్ ఆరోపించారు. అక్కడితో వీరి దోపిడీ ఆపలేదు. మరో 3200 ఎకరాలు పొందే విధంగా ప్రభుత్వమే ఫెసిలిటేటర్ గా వ్యవహరించబోతుందన్నారు. మొత్తంగా 8348 ఎకరాలను ఇండోసోల్ కి కట్టబెట్టారన్నారు. ఇంతకీ ఈ ఇండోసోల్ సంస్థ వెనక ఉన్నది ఎవరంటే... షిర్డీ సాయి ఎలక్ట్రికల్స్. షిర్డీ సాయి ఎలక్ట్రికల్స్ ఎవరిదో కాదు ముఖ్యమంత్రి సన్నిహితులదేనన్నారు. అసలు ఇండోసోల్ అనే సంస్థ పుట్టి ఈ రోజుకి 1 సంవత్సరం 9 నెలల 12 రోజులు మాత్రమే అయిందని.. అంటే ఏడాది కిందట సృష్టించిన డమ్మీ కంపెనీ పేరుతో భూ దోపిడీ కోసం న్యూ ఇండస్ట్రియల్ లాండ్ పాలసీ తెచ్చారని నాదెండ్ల మనోహర్ ఆరోపించారు. రూ. లక్ష షేర్ క్యాపిటల్ పెట్టుబడి పెట్టిన ఇండోసోల్ కంపెనీకి ఒక సంవత్సరం ఏడు నెలల్లో రూ. 76 వేల కోట్ల ప్రాజెక్టులు సీఎం జగన్ కట్టబెట్టారని ఇప్పటికే విపక్షాలు తీవ్రమైన ఆరోపణలుచేశాయి. వేల కోట్ల ప్రాజెక్టులు సొంతం చేసుకున్న ఇండోసోల్ కంపెనీ ఇడుపులపాయలో పుట్టిందని చెబుతున్నారు. వేల కోట్ల పెట్టుబడులు చేజిక్కించుకుంటున్న ఇండోసోల్ కు చెందిన నర్రా విశ్వేశ్వర్ రెడ్డి జగన్ రెడ్డి బినామీగా టీడీపీ, జనసేన కూటమి ఆరోపిస్తోంది. పెట్టుబడులు పెట్టిన అయిదు నెలల్లో ఇండోసోల్ నుంచి 49 శాతం షేర్లు అరబిందో గ్రూపు కొనేసిందని, మిగిలిన వాటిల్లో షేర్లు కొనుగోలు కోసం మరో జపనీస్ కంపెనీ వచ్చిందని, ఇది పెద్ద కుంభకోణమని టీడీపీ నేతలు గతంలో వివరాలు బయట పెట్టారు. ఇప్పుడు నాదెండ్ల మనోహర్.. ఆ కంపెనీ భూములు లీజుకు కాకుండా పూర్తిగా అమ్మకం పద్ధతిలో వేల ఎకరాలు ఇచ్చేసినట్లుగా బయట పెట్టడంతో రాజకీయంగా సంచలనం రేపే అవకాశాలు కనిపిస్తున్నాయి.

# విశాఖలో డేంజర్ బెల్స్

విశాఖపట్టణం నవంబర్ 16, దేశంలో అత్యంత సుందరమైన, వేగంగా అభివృద్ధి చెందుతున్న నగరాల్లో విశాఖపట్నం ఒకటి. పొడవైన తీరప్రాంతంతో పక్కనే పచ్చని కొండలతో అత్యంత అందంగా కనిపిస్తుంది. ఇలాంటి నగరానికి కాలుష్యం ముప్పు పొంచి ఉంది. అత్యంత కాలుష్య నగరంగా గుర్తింపు పొందుతోంది. దేశంలో టాప్ టెన్ కాలుష్య నగరాల జాబితాలో విశాఖ ఉండడం ఇప్పుడు కలవర పెడుతోంది. వైజాగ్ పోర్ట్, ఫార్మా కంపెనీలు, ఇతర పరిశ్రమల నుంచి వచ్చే కాలుష్యం విశాఖను ఇబ్బంది పెడుతోంది.దీనికి తోడు దీపావళి రోజున కాల్చిన క్రాకర్స్ కారణంగా విశాఖను గాలి కాలుష్యం కమ్మేసింది. గతంలో ఎన్నడూ లేనివిధంగా విశాఖలో ఎయిర్ క్వాలిటీ ఇండెక్స్ ప్రమాదకర స్థాయికి వెళ్లింది. ఈ ఏక్యూఐ ఏకంగా 308 కు చేరింది. దీపావళి రోజు దేశవ్యాప్తంగా 245 నగరాలు, పట్టణాల్లోని గాలి నాణ్యతను కేంద్ర కాలుష్య నియంత్రణ మండలి పరిశీలిస్తే దిమ్మ తిరిగే వాస్తవాలు వెలుగు చూశాయి. ఆదివారం సాయంత్రం నుంచి సోమవారం రాత్రి 10.30 గంటల వరకు ఉన్న పరిస్థితి సీపీసీబీ వివరించింది. దేశంలో మొత్తం 53 నగరాలు, పట్టణాలలో గాలి నాణ్యత వెరీ పూర్ కేటగిరీలో ఉంది. ఆ జాబితాలో విశాఖపట్నం కూడా ఉండడం ఆలోచించాల్సిన విషయం. ఆంధ్రప్రదేశ్‌లో ఎనిమిది నగరాలు, పట్టణాల్లో శాంపిల్స్‌ను సీపీసీబీ సేకరించగా అత్యధికంగా చిత్తూరులో ఏక్యూఐ 348 పాయింట్లు ఉండగా, విశాఖలో ఏక్యూఐ 308గా నమోదైంది.సోమవారం రాత్రి ఏడు గంటల నుంచి రాత్రి తొమ్మిది గంటల వరకు విశాఖలో బాణసంచా మోతతో మోగింది. ఒకపక్క వాయు కాలుష్యం, మరోపక్క శబ్ద కాలుష్యంతో విశాఖ వాసులు ఉక్కిరిబిక్కిరయ్యారు. అంతే కాదు గాలి కాలుష్యం సైతం అదే స్థాయిలో నమోదైంది. నగరంలోని పలు కీలక ప్రాంతాల్లో ఎయిర్ క్వాలిటీ దారుణంగా పడిపోయింది. ముఖ్యంగా వన్ టౌన్, ఎన్ఏడీ, గాజువాక, పోర్ట్ రోడ్, సిరిపురం జంక్షన్ లాంటి ఏరియాల్లో కాలుష్యం విపరీతంగా పెరిగి గాలి నాణ్యత పడిపోయింది. ఎయిర్ క్వాలిటీని నిర్ధారించే పార్టికలేట్ మ్యాటర్ (పీఎం) 2.5 మైక్రాన్లు లేదా అంతకంటే తక్కువ వ్యాసం గల కణాలను కాలుష్యానికి ముఖ్య కారకాలుగా సీపీసీబీ గుర్తిస్తుంది.గతేడాది దీపావళి సందర్భంగా నగరంలో ఈ గాలి నాణ్యత 233గా నమోదు కాగా ఇప్పుడు అది 308కి చేరడం తీవ్ర ఆందోళన కలిగించే విషయం. ఈ తరహా కాలుష్యంతో ముఖ్యంగా ఊపిరితిత్తులు, గుండె, క్యాన్సర్, చర్మ వ్యాధులు వస్తుంటాయని డాక్టర్లు హెచ్చరిస్తుంటారు. ఎయిర్‌క్వాలిటీ ఇండెక్స్ (ఏక్యూఐ) 51 నుంచి 100 వరకు ఉంటే సంతృప్తిగా, 101 నుంచి 200 అయితే మోడరేట్‌గా, అంతకు మించి 201 నుంచి 300 అయితే పూర్‌గా, ఇక 301 నుంచి 400 వరకు అయితే వెరీ పూర్, 401 నుంచి 500 అయితే తీవ్ర ఆందోళనకరంగా ఉన్నట్లు పరిగణిస్తారు. కానీ విశాఖలో ఏక్యూఐ 348గా నమోదు కావడం, వెరీ పూర్ కేటగిరీలో నాసిరకంగా ఉండడం ఆందోళన కలిగించే విషయం.

# ఏయూకు డబుల్ గుర్తింపు

విశాఖపట్టణం, నవంబర్ 16, ఆంధ్ర విశ్వవిద్యాలయానికి న్యాక్ ఏ డబుల్ ప్లస్ గ్రేడ్ ప్రకటించింది. ఈనెల మొదటి వారంలో ఏడుగురు సభ్యుల గల న్యాక్ బృందం ఏయూలో పర్యటించింది. ఈ మేరకు వారం వ్యవధిలోనే గ్రేడ్‌ను ప్రకటించింది. 2005 నుంచి న్యాక్ దేశంలో వివిధ విద్యా సంస్థల గ్రేడ్‌ను ప్రకటిస్తూ వస్తోంది. చివరిసారిగా 2016లో ప్రకటించింది. మధ్యలో కొవిడ్ కారణంగా రెండేళ్లు ప్రకటించలేదు. ఈ గ్రేడింగ్ ఐదేళ్ల పాటు కొనసాగుతుంది. ఏ డబుల్ ప్లస్ కారణంగా ఆంధ్రా యూనివర్సిటీకి అత్యంత ప్రతిష్టాత్మక గుర్తింపు లభించినట్లయింది. 98 సంవత్సరాల విశ్వవిద్యాలయం చరిత్రలో ఏ డబుల్ ప్లస్ గ్రేడ్ దక్కడం ఇదే తొలిసారి కావడం విశేషం. న్యాక్ ప్రమాణాలలో 3.74 శాతం సీజీపీఏతో దేశంలోనే అన్ని విశ్వవిద్యాలయాల కన్నా మొదటి స్థానంలో నిలిచిందన్నారు యూనివర్సిటీ వైస్ ఛాన్సలర్ పీవీజీడీ ప్రసాద్‌రెడ్డి. సాధారణంగా ఐదు సంవత్సరాలకే న్యాక్ గ్రేడింగ్ ఇస్తుంది. కానీ యూనివర్సిటీ ప్రమాణాలతో ఏడు సంవత్సరాలకు ఈ గ్రేడ్ లభించిందన్నారు. ఎ++ ర్యాంక్‌ను నిలబెట్టుకోవడానికి చాలా కృషి చేయాల్సి ఉందన్నారు. పుస్తకాల్లోని పాఠాలు బోధించి, మార్కులతో కూడిన పట్టాని చేతిలో పెట్టి వ్యవస్థకు ఏయూ స్వస్తి చెబుతూ. యూనివర్సిటీ ఇటీవలి కాలంలో విద్యార్థి అభివృద్ధికి మార్గదర్శిగా. పరిశోధనలకు ప్రధాన కేంద్రంగా మారుతోంది. వివిధ దేశాలు, యూనివర్సిటీలు, సంస్థల ఒప్పందాలతో చదువుకు సహకారం అందిస్తూ.. ప్రతి విద్యార్థినీ ఉన్నతంగా తీర్చిదిద్దుతూ జాతీయ స్థాయిలో అత్యున్నత స్థానం పొందింది. ఆంధ్ర విశ్వవిద్యాలయం 2002లో తొలిసారిగా 86.05 స్కోర్తో నాక్ ఏ గ్రేడ్ పొందిం ది. తరువాత 2008లో 3.64తో ఏ గ్రేడ్ ను 2016లో 3.6 స్కోర్ తో మరోసారి ఏ గ్రేడ్ ను సాధించింది. తాజాగా జాతీయ స్థాయిలో విశ్వవిద్యాలయాల్లో ఎన్నడూ లేని విధం గా స్టార్టప్ ఇంక్యుబేషన్ సెంటర్లు నెలకొల్పడం, చైర్ ప్రొఫెసర్లని ఏర్పాటు చేయడం తదితర మార్పులు చేశారు. దేశంలో విద్యాలయాన్ని ఉన్నత స్థానంలో నిలబెట్టాయి. విశ్వవిద్యాలయం.

# 1000 కోట్లు దాటిన ఆరోగ్యశ్రీ బిల్లులు

నెల్లూరు, నవంబర్ 16, ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం నెట్‌వర్క్ ఆస్పత్రులకు చెల్లించాల్సిన బకాయిలు వెయ్యి కోట్లను దాటిపోవడంతో ఇకపై చికిత్సలు అందించలేమంటూ ప్రైవేట్ ఆస్పత్రులు చేతులెత్తేశాయి.ఏపీ ఆరోగ్య శ్రీ ట్రస్టు గత ఆరు నెలల్లో వివిధ ఆస్పత్రులకు దాదాపు రూ.వెయ్యి కోట్లు బకాయిపడిందని, వాటిని వెంటనే చెల్లించకపోతే సేవలను అందించడం కష్టమని ప్రైవేటు ఆసుపత్రుల అసోసియేషన్ లేఖలో స్పష్టం చేసింది.నవంబర్ 27వ తేదీలోగా బకాయిలు విడుదలకు గడువు విధించింది.మరోవైపు ఆరోగ్యశ్రీలో వివిధ చికిత్సలకు చెల్లించే ప్యాకేజీల ధరలు కూడా పెంచాలని ప్రైవేట్ ఆస్పత్రులు డిమాండ్ చేస్తున్నాయి. ఈ మేరకు ప్రైవేట్ ఆస్పత్రుల అసోసియేషన్ సోమవారం వైద్య ఆరోగ్య శాఖ ముఖ్య కార్యదర్శి ఎం.టి. కృష్ణబాబుకు లేఖ రాసింది.రాష్ట్ర వ్యాప్తంగా 'నెట్‌వర్క్ ఆస్పత్రుల్లో కొన్నిచోట్ల 60 నుంచి 90 శాతం ఆరోగ్యశ్రీ చెల్లింపులపైనే ఆధారపడి నడుస్తున్నాయని చెప్పారు. ప్రభుత్వం నెలల తరబడి బిల్లులను చెల్లించక పోవడంతో తాము ఆర్థికంగా అనేక సమస్యలు ఎదుర్కోవలసి వస్తోందని చెబుతున్నారు.ట్రస్ట్ చెల్లించాల్సిన రూ.వెయ్యి కోట్లు వెంటనే చెల్లించి, సమస్యల పరిష్కారానికి సహకరించాలని విజ్ఞప్తి చేశారు. 2013 నుంచి ఇప్పటి వరకూ ఆరోగ్యశ్రీ ప్యాకేజీలు పెంచలేదని పదేళ్ల క్రితం ధరలే చెల్లిస్తున్నారని పేర్కొన్నారు. వివిధ రకాల వైద్య సేవలకు ఆరోగ్య శ్రీ టారిఫ్‌లను వెంటనే పెంచాలని, నెట్‌వర్క్ ఆస్పత్రుల సమస్యలు తెలిపేందుకు జాయింట్ కమిటీని ఏర్పాటు చేయాలన్నారు.ఆస్పత్రుల సమస్యల పరిష్కారానికి ప్రభుత్వం స్పందించడం లేదని, నవంబరు 27 తర్వాత నెట్‌వర్క్ ఆస్పత్రుల్లో ఆరోగ్యశ్రీ సేవలు కొనసాగించడం కష్టమని అసోసియేషన్ లేఖలో పేర్కొంది.కొద్ది నెలల క్రితం ఇదే రకమైన సమస్య తలెత్తడంతో రాష్ట్ర వ్యాప్తంగా ఆరోగ్యశ్రీ సేవలు నిలిపివేస్తామని హెచ్చరించడంతో రూ.400 కోట్ల వరకూ బకాయిలు విడుదల చేశారు. ఆ తర్వాత బకాయిలు పేరుకుపోయాయి. ప్రస్తుతం వాటికి చెల్లించాల్సిన బిల్లులు రూ.వెయ్యి కోట్లకు చేరాయి. ఈహెచ్‌ఎస్‌లో ఉద్యోగుల చికిత్సలకు చెల్లించాల్సిన బిల్లులతో కలిపితే ఈ మొత్తం మరింత పెరుగనున్నాయి.గత జూన్, జూలైలో నెట్‌వర్క్ ఆస్పత్రులు ఆందోళనకు దిగడంతో ఆరోగ్య శ్రీ ఆస్పత్రుల యాజమాన్యాలతో అధికారులు పలు దఫాలు చర్చలు జరిపారు. ఇకపై ఆస్పత్రులకు బిల్లులు బకాయిలు ఉండవని, ప్యాకేజీల పెంపుపై కూడా తుది నిర్ణయం తీసుకుంటామని హామీ ఇవ్వడంతో వెనక్కి తగ్గారు. ఐదు నెలల్లో పెండింగ్ బిల్లులు రూ.1,000 కోట్లకు చేరాయి. మరికొద్ది నెలల్లో ఎన్నికలు రానుండటంతో ఆస్పత్రులు కూడా బకాయిలు వసూలు చేసుకోవాలని తొందరపడుతున్నాయి. ఎన్నికల తర్వాత జాప్యం ఎక్కువ అవుతుందని ఆందోళన చెందుతున్నాయి.

# 13 రోజులే గడువు...

విజయవాడ, నవంబర్ 16,తెలుగుదేశం పార్టీ అధినేత చంద్రబాబు మధ్యంతర బెయిల్ గడువు ముగుస్తుంది. స్కిల్ డెవలప్‌మెంట్ స్కామ్ కేసులో ఆయన మధ్యంతర బెయిల్ పై చికిత్స పొందుతున్నారు. ఈ నెల 28వ తేదీన తిరిగిఆయన రాజమండ్రి సెంట్రల్ జైలుకు వెళ్లాల్సి ఉంటుంది. అంటే ఇంకా పదమూడు రోజులు మాత్రమే గడువు ఉంది. సుప్రీంకోర్టులో క్వాష్ పిటీషన్ పై తీర్పు కూడా దీపావళి పండగ సెలవుల తర్వాతనే అనిచెప్పింది. అంటే ఈ నెల 30వ తేదీన తీర్పు వచ్చే అవకాశాలున్నాయి. ఈ నెల 28న జైలుకు సరెండర్ కావాల్సిన పరిస్థితుల్లో చంద్రబాబు విషయంలో ఏం జరుగుతుందన్న టెన్షన్ టీడీపీ నేతల్లోనూ,శ్రేణుల్లోనూ నెలకొంది.ఇప్పటికే దాదాపు రెండు నెలలు ఆయన ప్రజల్లో తిరగకుండానే పుణ్యకాలం గడిచిపోయింది. సెప్టంబరు 8వ తేదీన నంద్యాలలో స్కిల్ డెవలప్‌మెంట్ స్కామ్ కేసులో సీబీఐచంద్రబాబును అరెస్ట్ చేసింది. అప్పటి నుంచి ఆయన జనంలోకి వెళ్లడం లేదు. యాభై రెండు రోజులు జైలులోనే రిమాండ్ ఖైదీగా ఉన్నారు. హైకోర్టు మధ్యంతర బెయిల్ ఇచ్చినప్పటికీ ఆరోగ్య పరీక్షలకేపరిమితమవ్వాలని, ఎటువంటి రాజకీయ కార్యక్రమాలను నిర్వహించకూడదని షరతులు విధించడంతో చంద్రబాబు హైదరాబాద్ లోని త తన ఇంటికే పరిమితమయ్యారు. రాజకీయ సమావేశాలకు కూడాదూరంగా ఉన్నారు. కేవలం సూచనలు మాత్రమే నేతలకు ఇస్తున్నారు. ఆంధ్రప్రదేశ్ ఎన్నికలకు ఇంకా 90 రోజులు మాత్రమే సమయం ఉంది. ఈ సమయం విపక్షంలో ఉన్న టీడీపీకి చాలదు. అభ్యర్థులఎంపిక దగ్గర నుంచి పొత్తుల్లో భాగంగా సీట్ల సర్దుబాటు వరకూ అంతా చంద్రబాబు మాత్రమే చూసుకోవాల్సి ఉంటుంది. అందుకే ఆయన తెలంగాణ ఎన్నికలకు కూడా దూరంగా ఉండాలనినిర్ణయించుకున్నారు.






ఎమ్మిగనూరు నవంబర్ 16 విభారె న్యూస్.గురువారం రోజు పట్టణంలోనీ మహిళా కాలేజ్ లో హ్యూమన్ రైట్స్ కమిటీ రైట్ టు ఇన్ఫర్మేషన్ ట్రస్ట్ డివిజన్ అధ్యక్షులు అజిత్ కుమార్ ఆధ్వర్యంలో బాల్య వివాహాలు,చైల్డ్ అబ్యూజ్,బాలికలపై జరుగుతున్న వేధింపులను అరికట్టాలని అవగాహన కార్యక్రమాన్ని ఏర్పాటు చేయడం జరిగింది..గ్రామీణ ప్రాంతాల్లో నేటికీ కూడా బాలికలను మైనార్టీ తీరకుండానే తల్లిదండ్రులు వివాహాలు చేస్తున్నారని దీనివల్ల అనేక మానసిక శారీరక సమస్యలు కొనితెచ్చుకుంటున్నారని తెలియజేశారు.ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా పాల్గొన్న పట్టణ ఎస్సై రమేష్ బాబు మాట్లాడుతూ చైల్డ్ ప్రోహిబిషన్ యాక్ట్ ప్రకారం అమ్మాయిలకు 18 అబ్బాయిలకు 21 సంవత్సరాల తర్వాతనే పెళ్లి చేయాలని,మైనారిటీ తీరకుండా వివాహాలు జరిపిస్తే చట్టపరమైన చర్యలు తీసుకుంటామని తెలియజేశారు.బాలికలపై వేధింపులకు పాల్పడితే చర్యలు తీసుకుంటామని తెలియజేశారు.మహిళా కాలేజ్ ప్రిన్సిపాల్ విజయ రాణి మాట్లాడుతూ భవిష్యత్తు లో ఉన్నత శిఖరాలకు ఎదిగిన తర్వాతనే వివాహాలు చేసుకోవాలని అలాగే చదువు మీద దృష్టి కేంద్రీకరించి చెడు వ్యసనాలకు గురికాకుండా మానసిక ప్రశాంతతను అలవర్చుకోవాలని తెలియజేశారు.. హిస్టరీ లెక్చరర్ రవి ప్రభాస్ మాట్లాడుతూ బాలికలు ఆర్థిక పరిపుష్టిని సాధించి న తర్వాత అలాగే సమాజానికి కేంద్ర బిందువుగా ఉన్న మహిళలు అన్ని రంగాల్లో రాణించి వ్యక్తిగత అభివృద్ధి సాధించిన తర్వాతనే వివాహాలు చేసుకోవాలని తెలియజేశారు..ఈ కార్యక్రమంలో హెచ్ఆర్సీ సభ్యులు ప్రతాప్,శ్రీకాంత్,మల్లేష్ కళాశాల లెక్చరర్లు హరి,సురేంద్ర విద్యార్థినులు తదితరులు పాల్గొన్నారు..

## మహిళా సమాఖ్య రాష్ట్ర 15వ మహాసభలను జయప్రదం చేయండి

**మహిళా సమాఖ్య రాష్ట్ర ప్రధాన కార్యదర్శి దుర్గా భవాని**




విభారె న్యూస్ నంద్యాల మా ప్రతినిధి నవంబర్ 16- నంద్యాలలో 17, 18, 19వ తేదీలలో జరిగే రాష్ట్ర మహిళా సమాఖ్య రాష్ట్ర 15వ మహాసభలను జయప్రదం చేయాలని మహిళా సమాఖ్య రాష్ట్ర ప్రధాన కార్యదర్శి దుర్గా భవాని పిలుపునిచ్చారు. నంద్యాల జిల్లా కేంద్రం సిపిఐ కార్యాలయంలో గురువారం జరిగిన విలేకరుల సమావేశంలో దుర్గా భవాని మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ మహిళా సమాఖ్య స్వేచ్ఛ, సమానత్వం కోసం పోరాడుతుందని పేర్కొన్నారు ఈ మహాసభల్లో రాష్ట్ర వ్యాప్తంగా వందలాది మంది మహిళలు పాల్గొంటారని ఆమె తెలిపారు. ప్రభుత్వ ప్రజా వ్యతిరేక విధానాలపై, మహిళలపై జరుగుతున్న అత్యాచారాలు అరికట్టాలని, పెరుగుతున్న ధరలు అదుపు చేయాలని డిమాండ్ చేశారు. శుక్రవారం టేక్కే మార్కెట్ యార్డ్ నుండి మహిళలతో భారీగా ప్రదర్శన ఏర్పాటు చేశామని, రాజ్ సర్కిల్, శ్రీనివాస సెంటర్ మీదుగా మునిసిపల్ టౌన్ హాల్ కు ప్రదర్శన చేరుకుంటుందని, టౌన్ హాల్ ప్రాంగణంలో బహిరంగ సభ ఉంటుందన్నారు. ఈ బహిరంగ సభలో జాతీయ, రాష్ట్ర నాయకులు పాల్గొంటారని ఆమె వివరించారు.

## తెలుగుదేశం, జనసేన పార్టీ ఇన్చార్జిలను సన్మానించిన దయాసాగర్.



ఎమ్మిగనూరు నవంబర్ 16 విభారె న్యూస్.గురువారం రోజు జరిగినటువంటి తెలుగుదేశం జనసేన పార్టీల ఆత్మీయ సమావేశం లో తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ బివి జయ నాగేశ్వర్ రెడ్డి ని, జనసేన పార్టీ ఇంచార్జ్ రేఖ గౌడ్ ని తెలుగుదేశం పార్టీ ఫ్లోర్ లీడర్ వి జి ఏ దయాసాగర్ పూలమాలతో ఘనంగా సన్మానించారు.

# జర్నలిస్టుల ఇళ్లస్థలాల కేటాయింపు జీవోకు సవరణ చేయాలి.

**- నామమాత్రపు ధర కు స్థలాలను కేటాయించాలి.**

**-మీడియా అకాడమీ చైర్మన్ కొమ్మినేనికి ఏపీడబ్ల్యూజేఎఫ్ వినతి.**



కర్నూలు జిల్లా ప్రతినిధి నవంబర్ 16 విభారె న్యూస్.ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ మంత్రివర్గం ముఖ్యమంత్రి వై.ఎస్.జగన్మోహన్రెడ్డి నేతృత్వంలో జర్నలిస్టులకు ఇళ్లస్థలాలు కేటాయించేందుకు తీసుకున్న నిర్ణయం పట్ల ఆంధ్రప్రదేశ్ వర్కింగ్ జర్నలిస్టు ఫెడరేషన్ (ఎ.పి.డబ్ల్యు.జె.ఎఫ్) హర్షం వ్యక్తం చేసి కృతజ్ఞతలు తెలియజేస్తోందని జర్నలిస్టులకు ఇళ్లస్థలాలు కేటాయించే నియమనిబంధనలకు సంబంధించిన ఉ త్తర్వులలో కొన్ని సవరణలు చేయాలని కోరుతూ గురువారం జిల్లా పర్యటనకు వచ్చిన మీడియా అకాడమీ చైర్మన్ కొమ్మినేని శ్రీనివాసరావు కు ఏపీడబ్ల్యూజేఎఫ్ రాష్ట్ర కార్యదర్శి మద్దులేటి నగర అధ్యక్షులు శివకుమార్ ప్రధాన కార్యదర్శి నాగేంద్ర,ఉపాధ్యక్షులు రమేష్ లు కలెక్టర్ కార్యాలయంలో ఆయనకు వినతిని అందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జిల్లా శాఖల నుంచి వచ్చిన అభిప్రాయాలు రాష్ట్ర కమిటీ నిర్ణయాలు మీకు మీడియా చైర్మన్ దృష్టికి తీసుకెళ్లామన్నారు.అందులో భాగంగా ప్రధానంగా ఉన్న సమస్యలు1. జర్నలిస్టుల కు ఇళ్ల స్థలాలకు సంబందించిన నిబంధనల్లో 60/40 ని రద్దు చేసి జర్నలిస్టుల ఆర్థిక స్థితిగతులకు అనుగుణంగా నామ మాత్రపు ధరకు ఇవ్వాలి. 2. రాష్ట్ర కేంద్రంలో ఐదు సంవత్సరాలు, జిల్లాలో మూడు సంవత్సరాల అనుభవం గల జర్నలిస్టు అందరికీ ఇంటిస్థలం కేటాయించేందుకు వీలుగా నిబంధన సవరించాలని విజ్ఞప్తి చేస్తున్నాం. దరఖాస్తు చేసుకునేవారు అక్రెడిటేషన్ లేదా యాజమాన్యం ఇచ్చే నియామక ఉత్తర్వు పరిగణనలోకి తీసుకోవాలి. చాలా మంది జర్నలిస్టుల కు నియోజకవర్గానికి 2 అక్రిడేషన్ లో భాగంగా జిల్లాల్లో చాలా మందికి అక్రిడేషన్ కార్డులు మంజూరు కాలేదు.అందుకు గాను యాజమాన్యం ఇచ్చే నియామక ఉత్తర్వులను పరిగణనలోకి తీసుకోవాలని అలాగే ఏర్పాటుచేసిన కమిటీలు వాటిని పరిశీలించి అర్హతను ధృవీకరించేందుకు అనుమతించాలి. ప్రభుత్వ ఉత్తర్వులు త్వరితగతిన అమలుపరిచేందుకు వీలుగా రాష్ట్రస్థాయిలో సమాచార శాఖ కమిషనర్ నేతృత్వంలో యూనియన్ల ప్రతినిధులు, లేదా సీనియర్ జర్నలిస్టులతో కమిటీ ఏర్పాటు తప్పనిసరి అని భావిస్తున్నాం.3. దరఖాస్తుల స్వీకరణకు గడువు 15 రోజులకు పరిమితం చేయాలి. వాటి స్క్రూటినీ తదితర అంశాలు వెంటనే పూర్తి చేసేందుకు ఏర్పాట్లు చేయాలి.4. జర్నలిస్టుల ఆర్థికస్థితి గతులను పరిగణనలోకి తీసుకుని నామమాత్రపు ధరకు ఇంటిస్థలం కేటాయించి నిర్మాణాలు చేపట్టేవారికి జగనన్న హోసింగ్ కాలనీల లాగే సదుపాయం కల్పించే ఏర్పాటు చేయాలి. గతం లోని ప్రభుత్వాలు జర్నలిస్టులకు ఇంటిస్థలం గృహనిర్మాణ సహకార సొసైటీల ద్వారా కేటాయించిన సందర్భంలో భూమి ధర నామమాత్రంగా ఉండేవిధంగా నిర్ణయించిన విషయం ఈ సందర్భంగాగుర్తుచేస్తున్నాం. జర్నలిస్టుల కాలనీలు అభివృద్ధి చేసే విషయంలో కూడా రోడ్లు, మంచినీరు, మురు గునీటి పారుదల వ్యవస్థ, విద్యుచ్ఛక్తి సదుపాయాలను కల్పించాలని కోరుతున్నాం.5. జర్నలిస్టు ప్రాతిపదికన ఇస్తున్న సదుపాయం కనుక ఇతర నిబంధనలు లేకుండా చూడాలి. ప్రభుత్వం నుంచి ఇంటిస్థలం పొందినవారు ఆ పథకం నుంచి వైదొలిగినవారికి జర్నలిస్టులకు ఇచ్చే ఇంటిస్థలం పొందే అవకాశం కల్పించాలి.6. రాష్ట్రంలోని గిరిజన ప్రాంతాల్లో పనిచేస్తున్న గిరిజనేతర జర్నలిస్టులు స్థానికంగా ఇంటిస్థలం పొందే అవకాశం 1/70 చట్టం మూలంగా లేకుండా పోతుంది. వారికి సమీపంలోని మైదాన ప్రాంతంలో ఇంటిస్థలం కేటాయించేందుకు వీలుగా నిబంధన కల్పించాలి. పైన సూచించిన సవరణలను పరిశీలించి తగిన నిర్ణయం తీసుకుని రాష్ట్రంలోని జర్నలిస్టుల సుదీర్ఘ నిరీక్షణకు చరమగీతం పాడాలని కోరారు

# సాగునీటి కోసం మోటార్లు వినియోగిస్తే చర్యలు తీసుకోండి

**జిల్లా కలెక్టర్ డాక్టర్ మనజీర్ జిలాని సమూన్**



విభారె న్యూస్ నంద్యాల మా ప్రతినిధి నవంబర్ 16-కేసీ కెనాల్ ఆయకట్టు కింద పంటలు సాగు చేసిన రైతులు పంట పొలాలకు మోటార్ ఇంజన్ల ద్వారా అక్రమంగా నీటిని వినియోగిస్తే చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ డా. మనజీర్ జిలాని సమూన్ సంబంధిత మండల తాసిల్దారులు, పోలీసు అధికారులను ఆదేశించారు. కలెక్టరేట్ లోని ఆయన చాంబర్లో జూమ్ వీడియో కాన్ఫరెన్స్ ద్వారా కేసీ కెనాల్ వారబందీ నీటి విడుదలపై ఇరిగేషన్, వ్యవసాయ,సంబంధిత మండల తాసిల్దారులు, పోలీసు అధికారులతో కలెక్టర్ సమీక్షించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ డా. మనజీర్ జిలాని సమూన్ మాట్లాడుతూ కేసీ కెనాల్ పరివాహక ప్రాంతంలో అక్రమ నీటి వాడకాన్ని అరికట్టేందుకు సంబంధిత మండల తాసిల్దారు లు, పోలీసు అధికారులు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని ఆదేశించారు. కె.సి.ప్రధాన కాలువ నుండి మోటార్ ఇంజన్ల ద్వారా అక్రమంగా నీటిని వాడితే సంబంధిత వ్యక్తులపై చర్యలు తీసుకోవాలని సూచించారు. మండల తాసిల్దార్, ఎంపీడీవో, కేసీ కెనాల్ ఇంజనీరింగ్ అధికారి, ఎస్సై, వ్యవసాయ అధికారి మండల బృందంగా, వీఆర్వో, పంచాయతీ కార్యదర్శి, పోలీస్, వ్యవసాయ, ఇరిగేషన్ సిబ్బంది గ్రామ బృందాలుగా ఏర్పాటై కాలువల వెంట పర్యవేక్షించి మోటార్లతో అక్రమ నీటిని వినియోగించకుండాచర్యలుతీసుకోవాలనికలెక్టర్ ఆదేశించారు.అలాగేకె.సి.కెనాల్ప్రధానకాలువ తూముల సమీపంలో రైతులు ఉంటే చర్యలు తీసుకోవాలన్నారు. దొర్నిపాడు మండలంలో కొంతమంది రైతులు కెనాల్ పై అక్రమంగా పైపులు వేసుకొని దిగువ ఆయకట్టు రైతులకు నీరందకుండా అడ్డుకుంటున్నారన్నారు. అలాగే స్లూయిస్ ల దగ్గర ఇష్టం వచ్చినట్లు ఆపరేట్ చేయకుండా సంబంధిత ఇరిగేషన్, పోలీస్,వ్యవసాయ, రెవెన్యూ అధికారులు చర్యలు తీసుకోవాలని కలెక్టర్ సూచించారు. కెనాల్ మీద వ్యవసాయ మోటార్లు వినియోగించకుండా నిరంతరాయంగా పెట్రోలింగ్ నిర్వహించాలని సంబంధిత అధికారులను కలెక్టర్ ఆదేశించారు. నిబంధనలను అతిక్రమించిన వ్యక్తులపై చర్యలు తీసుకోవాలని కలెక్టర్ సూచించారు. పొన్నాపురం నుండి 16వ లాక్ వరకు (జిల్లెల) 16వ లాక్ నుండి 27వ లాక్ వరకు (ఆళ్లగడ్డ) దిగువ ప్రాంత రైతులకు 7 రోజులు చొప్పున వారబందీ ప్రకారం నీటి విడుదలకు చర్యలు తీసుకోవాలని కేసీ కెనాల్ ఈఈ ని కలెక్టర్ ఆదేశించారు. పై ప్రాంతాల్లో ఉన్న రైతులే నీటిని కట్టుకోకుండా క్రింది పాత్ర రైతులకు కూడా నీరు వదిలేందుకు ఒప్పందం చేసుకొని రైతులు సమన్వయంతో వ్యవహరించేలా చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులను కలెక్టర్ ఆదేశించారు. ఉన్న నీటి వనరులను చక్కగా సద్వినియోగం చేసుకొని వీలైనంత అధిక ఆయకట్టుకు నీటిని అందించేలా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఆదేశించారు. రైతులు కూడా నీటిని వృధా చేయకుండా సక్రమంగా వినియోగించుకునేలా చర్యలు తీసుకోవాలని రెవిన్యూ, వ్యవసాయ అధికారులను కలెక్టర్ ఆదేశించారు.రబీ సీజన్ లోని పంటలకు నీరు ఇచ్చే అవకాశం లేనందున రైతు భరోసా కేంద్రాల ద్వారా రైతులకు సమాచారం ఇవ్వాలని వ్యవసాయ అధికారులను కలెక్టర్ ఆదేశించారు. కేసీ కెనాల్ ఆయకట్టు రైతులకు వారబందీ ప్రకారం నీరు ఇచ్చే సమాచారాన్ని రైతు భరోసా కేంద్రాల ద్వారా రైతులకు వివరించాలన్నారు.

## ప్రజలతో మమేకమవుదాం: టిడిపి, జనసేన

**కోట్ల క్యాంపు ఆఫీసులో పరిచయం వేదికలో పాల్గొన్న జనసేన ఇంచార్జ్ రేఖాగౌడ్.**



ఎమ్మిగనూరు నవంబర్ 16 విభారె న్యూస్.రానున్న ఎన్నికల్లో రాష్ట్రంలో జగన్ పాలనను మట్టి కరిపించి తెలుగుదేశం పార్టీ,జనసేనలు విజయ దుందుభి మ్రోగించడానికి ఇరు పార్టీలు సమన్వయంతో ప్రజల్లోకి వెళ్లి మమేకం కావాలని టిడిపి, జనసేన పార్టీల నేతలు పిలుపునిచ్చారు. మాజీ కేంద్రమంత్రివర్యులు, తెలుగుదేశం పార్టీ జాతీయ ఉ పాధ్యక్షులు కోట్ల జయ సూర్య ప్రకాష్ రెడ్డి ఆదేశాల మేరకు గురు వారం టిడిపి నేతలు పరిచయం కార్యక్రమం ఏర్పాటు చేశారు. జనసేన పార్టీ ఎమ్మిగనూరు నియోజకవర్గం ఇన్చార్జ్ శ్రీమతి రేఖా గౌడ్ టిడిపి నేతలను మర్యాదపూర్వకంగా కలిశారు.ఈ సందర్భంగా ఇరు పార్టీల నేతలు పరస్పరంగా పరిచయం చేసుకున్నారు. రాజకీయాలపై, అనుసరించాల్సిన వ్యూహాలపై చర్చించారు. తెలుగుదేశం పార్టీ ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న బాబు షూరిటీ- భవిష్యత్తుకు గ్యారెంటీ కార్యక్రమాన్ని ఇరు పార్టీలు పాల్గొని ఇంటింటా ప్రచారం నిర్వహించి ప్రజలకు అవగాహన కల్పించాల్సిన అవసరం ఉందన్నారు. నియోజకవర్గ స్థాయిలో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను గుర్తించి ఉమ్మడి మేనిఫెస్టోలో పొందుపరచి అధికారంలోకి వచ్చిన వెంటనే పరిష్కరించేలా ప్రజలకు భరోసానివ్వాలన్నారు. ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డికి ఒక్క ఛాన్స్ పేరుతో అధికారం కట్టి పెట్టినందుకు ప్రజలు పశ్చాతాపం పడుతున్నారన్నారు. టిడిపి అధినేత నారా చంద్రబాబునాయుడు తోనే రాష్ట్రానికి భవిష్యత్తు అని పేర్కొన్నారు. అధికారంలోకి వచ్చిన వెంటనే కర్నూలు జిల్లాలో పెండింగ్ లో ఉన్న ప్రాజెక్టులను పూర్తిచేసి జిల్లాను సస్యశ్యామలంగా మార్చి రైతులకు అంకితం చేస్తామన్నారు.ఈ కార్యక్రమంలో టిడిపి నేతలు ఆరవీటి సుధాకర్ శెట్టి, కదిరికోట ఆదెన్న, మాజీ జిల్లా వక్ఫ్ బోర్డు డైరెక్టర్ జి.అల్తాఫ్, కర్నూల్ పార్లమెంటు నియోజకవర్గం టిడిపి కురువ సాధికారిక కమిటీ సభ్యులు అడ్వకేట్ కేటి మల్లికార్జున,మాజీ ఆత్మ చైర్మన్ కందనాతి శ్రీనివాసులు, మాజీ మున్సిపల్ కౌన్సిలర్ మాచాని శివకుమార్, తెలుగు మహిళా నాయకురాలు అగ్రహారం పార్వతమ్మ, గోకారమ్మ, టిడిపి ముస్లిం మైనార్టీ నాయకులు కె..యం.డి. అబ్దుల్ జబ్బార్, ఆఫ్ఘాన్ వలి భాష, ఎమ్మిగనూరు మండలం నాయకులు మాసుమాన్ దొడ్డి బోయ శ్రీనివాసులు, జనసేన పార్టీ చేనేత విభాగం రాష్ట్ర కార్యదర్శి రవి ప్రకాష్, జనసేన పార్టీ గోనెగండ్ల మండలం నాయకులు గానిగ భాష,కాసిం సాహెబ్, విజయ్, జనసేన పార్టీ నందవరం మండలం నాయకులు ఇబ్రహీంపురం ఎల్లప్ప, జనసేన పార్టీ ఎమ్మిగనూరు పట్టణం నాయకులు షబ్బీర్, కరణం రవి, వినయ్ తదితరులు పాల్గొన్నారు.

## తాలుకా పోలీసు స్టేషన్ ఆకస్మిక తనిఖీ చేసిన జిల్లా ఎస్పీ..

**-గ్రామాలలో శాంతిభద్రతల పై ప్రత్యేక దృష్టి సారించాలి..: జి.కృష్ణకాంత్,జిల్లా ఎస్పీ**



కర్నూలు జిల్లా ప్రతినిధి నవంబర్ 16 విభారె న్యూస్.కర్నూలు,బి.తాండ్రపాడు సమీపంలోని కర్నూలు తాలుకా పోలీసు స్టేషన్ గురువారం కర్నూలు జిల్లా ఎస్పీ జి. కృష్ణకాంత్ ఆకస్మిక తనిఖీ చేశారు.అనంతరం ఎస్పీ మాట్లాడారు. పోలీసు స్టేషన్ లోని రికార్డులను పరిశీలించారు.గ్రామాల్లో శాంతి భద్రతల పరిరక్షణపై ఆరా తీశారు.రౌడీ షీటర్స్, చెడుప్రవర్తన కలిగిన వారికి కౌన్సిలింగ్ చేయాలన్నారు.పెండింగ్ కేసుల దర్యాప్తు ను త్వరగా పూర్తి చేయాలన్నారు.క్రైమ్ రేట్ ను తగ్గించేందుకు బాగా పని చేయాలని సిబ్బందికి సూచించారు. సిబ్బంది యోగా క్షేమాలు అడిగి తెలుసుకున్నారు.తగిన సూచనలు, సలహాలు చేశారు.ప్రతి ఒక్కరూ హెల్మెట్ ధరించాలన్నారు.డ్రైవింగ్ లైసెన్సులు , వాహనాల ధృవపత్రాలు కలిగి ఉండాలన్నారు. పోలీసు స్టేషన్ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలన్నారు.ఎక్సైజ్ కేసులలో సీజ్ చేసిన వాహనాలను త్వరగా డిస్పోజ్ చేయాలన్నారు.ఈ కార్యక్రమంలో తాలుకా పోలీసుస్టేషన్ సిఐ శ్రీరామ్,డిసిఆర్ బి సిఐ గుణశేఖర్ బాబు,ఎస్సైలు సమీర్ భాషా,రామయ్య, సిబ్బంది పాల్గొన్నారు.

EDITED, PRINTED,PUBLISHED AND OWNED BY AVULA VIJAYA BHASKARA REDDY PRINTED AT SRI SANTOSH PRINTERS SHOP NO. 67-58/A2,OPP TAMIL NADU MERCANTILE BANK, OLD BUSTAND, KURNOOL- 518 001. ANDHRA PRADESH. PUBLISHED FROM AVULA HUSSAIN REDDY COLONY,7-5-230, NANDYAL ROAD ALLAGADDA-518 543. KURNOOL DISTRICT. ANDHRA PRADESH. EDITOR : AVULA VIJAYA BHASKARA REDDY. RNI No : APTEL/2019/77190